పరిశ్రమల్లో జరిగే ప్రమాదాలపై
సమగ్ర విచారణ జరపాలి

- నిర్లక్ష్యంగా వ్యవహరించే పరిశ్రమలపై చర్యలు శూన్యం
- నిత్యం జరిగే ప్రమాదాల్లో కార్మికులు మృత్యువాత
- ప్రమాదాలను నివారించాలని సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పారిశ్రామిక ప్రాంతంలోని పరిశ్రమల్లో నిత్యం జరిగే ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కంపెనీల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలో ఉన్న ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఉమ్మడి మెదక్ జిల్లా కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పటాన్‌చెరు, హత్నూర, గుమ్మడిదల, బొల్లారం, పాశమైలారం, గడ్డపోతారం, బొంతపల్లి, సంగారెడ్డి, కొండాపూరం, సదాశివపేట వంటి ప్రాంతాల్లో వారంలో ఒకటి రెండు అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని, దాంతో కార్మికులు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా మార్చి నెలలో పరిశ్రమల్లో నిర్వహించే భద్రతా వారోత్సవాలు మొక్కుబడి కోసం తప్ప ప్రమాదాలను నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. ప్రమాదాలు జరుగుతున్నా ఎలాంటి తనిఖీలు చేయకుండా కంపెనీలు ఇచ్చే ముడుపులకు ఆశపడి కార్మికుల చావులకు కారణమవుతున్న డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, మంత్రి జోక్యం చేసుకుని పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకునేలా చొరవ చూపాలన్నారు. పరిశ్రమల యాజమాన్యాలు లాభాపేక్ష తప్ప కార్మికుల భద్రత గురించి ఆలోచించడంలేదన్నారు. ఫిబ్రవరి నెలలో జరిగిన ఐదు ప్రమాదాల్లో ఐదుగురు కార్మికులు మరణించగా 50 మంది కార్మికులు గాయాల పాలై ఆస్పత్రుల్లో చేరినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యాజమాన్యాలకు అనుకూలంగా చట్టాలను మార్పు చేసిన ఫలితంగా కార్మికుల భద్రత గాలికి వదిలేస్తున్నారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించడంతో పాటు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ప్రమాదాలను అరికట్టకపోతే రాబోయే కాలంలో కార్మికుల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ.మల్లేశం, కె.రాజయ్య, జిల్లా నాయకులు పాండురంగారెడ్డి, నాగేశ్వర్‌రావు, జార్జ్, ఎన్.శ్రీనివాస్, నర్సింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

'సగటు'తో సతమతం

గృహజ్యోతి పథకంలో బాలారిష్టాలు

- మీటర్ రీడింగ్ సకాలంలో తీయక అనర్హత
- 200 యూనిట్ల ఫ్రీ కరెంటు కోసం పాట్లు
- కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

'గృహజ్యోతి' పథకంలో భాగంగా జీరో కరెంట్ బిల్లు వచ్చిన లబ్దిదారుల్లో సంతోషం వెల్లివిరుస్తుండగా.. అర్హతవున్నా మీటర్ రీడింగ్ సకాలంలో తీయకపోవడంతో సున్నా బిల్లుకు నోచుకోని వినియోగదారులు నైరాశ్యంలో ఉన్నారు. 30 రోజుల బిల్లును 36 రోజులకు తీసి.. నెలరోజులకు యావరేజ్ కట్టడంతో అర్హత కోల్పోయిన వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు.


ఎంపీడీవో కార్యాలయం వద్ద దరఖాస్తుదారులు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

గృహజ్యోతి పథకంలో భాగంగా ప్రభుత్వం ఈనెల నుంచి అమలు చేస్తున్న 200 యూనిట్ల లోపు ఫ్రీ కరెంట్‌కు అర్హతున్నా నోచుకోలేకపోయిన వినియోగదారుల్లో ఆందోళన నెలకొంది. ఒక్కొక్కరికి ఒక్కో సమస్య ఉత్పన్నమవు తుండటంతో కరెంట్ ఆఫీసులు, పంచాయతీ, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈనెలతో బాలారిష్టాలను అధిగమించి వచ్చేనెల నుంచి అర్హులందరికీ సంపూర్ణంగా ఉచిత విద్యుత్ అమలు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్లను సైతం నెలకొల్పింది. వారం రోజుల క్రితం ప్రారంభమైన ఈ కౌంటర్లకు వినియోగదారులు బారులు తీరుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తులో లోపాల కారణంగా కొందరు అర్హత కోల్పోగా.. కొందరు దరఖాస్తు సమయంలో సరైన ఆధారాలను సమర్పించకపోవడం కూడా సమస్యగా మారింది. కొన్ని ఆన్‌లైన్ సమస్యలు కూడా వెలుగుచూస్తున్నాయి. రాష్ట్రంలో చాలా చోట్ల ఈ సమస్య ఉంది. కొంతమందికి జీరో బిల్లు వచ్చి మరికొందరికి రాకపోవడంతో ఆసంతృప్తిలో ఉన్నారు. దీనిపై ఒక్కొక్క చోట వేలల్లో దరఖాస్తులు అందుతున్నాయి.

ఖమ్మం కార్పొరేషన్‌లోనే ఒక్కరోజే 5వేల దరఖాస్తులు..

ప్రజాపాలన దరఖాస్తుల్లో లోపాలను సరిదిద్దేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లకు జనం భారీగా బారులు తీరుతున్నారు. ఖమ్మం కార్పొరేషన్‌లో సోమవారం ఒక్కరోజే ఐదువేల మందికి పైగా దరఖాస్తులు సమర్పించారు. పది కౌంటర్ల ద్వారా వీటిని స్వీకరించారు. సిబ్బంది కార్యాలయానికి రాకముందు నుంచే బాధితులు బారులు తీరుతున్నారు. కార్పొరేషన్‌లో 1,00,736 దరఖాస్తులు వచ్చాయి. వాటిని ఆన్‌లైన్ చేసినా జీరో కరెంట్ బిల్లు రాకపోవడంతో ఎక్కడ తప్పిదం జరిగిందో తెలియక వినియోగదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయాల్లోనూ ఇదే తంతు కొనసాగుతోంది. వేలాదిగా దరఖాస్తులు సమర్పిస్తుండటంతో సర్వర్ బిజీ వస్తోంది. జిల్లా వ్యాప్తంగా 4.27 లక్షల గృహ విద్యుత్ వినియోగదారులున్నారు. వీరిలో 3.85 లక్షల మంది 200 యూనిట్ల లోపు కరెంట్ వినియోగిస్తున్నట్లు ప్రజాపాలనలో దరఖాస్తు చేశారు. ఆధారాలను పరిశీలిస్తే 3.55 లక్షల మంది సరైన ఆధారాలు సమర్పించారు. వీరిలో 2.29 లక్షల మంది మాత్రమే జీరో బిల్లుకు అర్హులుగా అధికారులు గుర్తించారు.

యావరేజ్ పేరుతో అనర్హత..

మీటర్ రీడింగ్ సకాలంలో తీయకపోవడంతో యావరేజ్ (సగటు) ప్రాతిపదికన బిల్లు కౌంట్ చేస్తున్నారు. ఒక నెల 36 రోజులకు మరో నెల 27 లేదంటే 28 రోజులకు రీడింగ్ తీస్తున్నారు. సగటు నెలరోజులకు లెక్కిస్తుండటంతో యూనిట్లు 200కు పైగా చేరుతున్నాయి. దీనివల్ల 200 యూనిట్ల సమీపంలోకి వచ్చిన వారి సగటు లెక్కించడంతో అర్హత కోల్పోతున్నారు.

193 యూనిట్లు వాడినా రాని మైనస్ బిల్లు

193 యూనిట్లు వాడినా సగటు పేరుతో అనర్హత..

ఎర్రుపాలెం మండల కేంద్రానికి చెందిన కోటి శివారెడ్డి ఖమ్మం బుర్హన్ పురంలోని (ఏరియా జోన్ 11) ఆర్. అనురాధ (యూఎస్‌సీఎన్‌వో :15420138) ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. ప్రయివేటు అకౌంటెంట్‌గా పని చేస్తున్నారు. జనవరిలో 4వ తేదీన ఆయన కరెంట్ బిల్లు తీశారు. తిరిగి ఫిబ్రవరి 9వ తేదీన అంటే 36 రోజుల తర్వాత రీడింగ్ చేశారు. మొత్తం ఆయన 292 యూనిట్లు వాడితే సగటు లెక్కించి 251 యూనిట్లుగా తేల్చారు. మొత్తం నెట్ ఎమౌంట్ రూ.1818 పేర్కొంటూ బిల్లు ఇచ్చారు. ఫిబ్రవరిలో 9వ తేదీన బిల్లు చేసిన అధికారులు తిరిగి 27 రోజుల తర్వాత మార్చి 7వ తేదీన ఈనెల బిల్లు తీశారు. మొత్తం 193 యూనిట్లు వాడినట్టు తేల్చారు. గత నెల 36 రోజులు, ఈనెల 27 రోజులు వెరసి 30 రోజుల సగటు తీశారు. దాంతో శివారెడ్డి వాడిన యూనిట్ల సంఖ్య 207.30కు చేరింది. దీనివల్ల అతను గృహజ్యోతి జీరో కరెంట్ పథకానికి అర్హత కోల్పోయాడు. ఇలా ఎంతో మంది సగటు గణాంకాలు తెలియక సతమతమవుతున్నారు.

బార్డర్లోకి వస్తే ఇలాంటి ఇబ్బందులే.. : - ఎ. సురేందర్, ఖమ్మం సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్

200 యూనిట్ల లోపు వాడితే జీరో కరెంట్ బిల్లు వస్తుంది. కానీ మీటర్ రీడింగ్ వివిధ కారణాల రీత్యా ఒకనెల 27 రోజులకు తీయవచ్చు.. ఒక నెల 36, 37 రోజులకు కూడా తీయవచ్చు. దీనిబట్టి నెల సగటు (యావరేజ్) లెక్కించాల్సి ఉంటుంది. అలాంటప్పుడు బార్డర్‌లో ఉన్నవారి యావరేజ్ 200 యూనిట్ల దాటే అవకాశం ఉంది. కాబట్టి వీలైనంత వరకు 170-180 యూనిట్ల లోపు వాడితే సగటు తీసినా ఇబ్బంది ఉండదు. ఈనెల తక్కువ యూనిట్లు వాడితే ఇలాంటి వారు వచ్చేనెల అర్హత పొందుతారు. ఈనెల 200 యూనిట్ల లోపు వాడినా వచ్చేనెల అంతకుమించి వాడితే ఆ నెల బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. మరుసటి నెల యావరేజ్ యూనిట్లు తగ్గితే చెల్లించాల్సిన అవసరం ఉండదు.

టీఎస్ స్థానంలో.. ఇక టీజీ

- నేటి నుంచి టీజీ పేరుతో వాహన రిజిస్ట్రేషన్లు
- రాష్ట్రవ్యాప్తంగా టీజీ 0001 నుంచి ప్రారంభం
- కొత్త వాహనాలకే ఈ రిజిస్ట్రేషన్
- యథావిధిగా ఏపీ, టీఎస్ నంబర్ ప్లేట్లు..
- సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసిన రవాణాశాఖ

నవతెలంగాణ- సిటీబ్యూరో

నేటి నుంచి వాహనాల రిజిస్ట్రేషన్స్ టీజీ పేరుతో జరగనున్నాయి. ఇందుకు సంబంధించి గెజిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలోని అన్ని ఆర్టీఏ కార్యాలయాల్లో శుక్రవారం ఉదయం నుంచే టీజీ 0001 సీరిస్ పేరిట వాహనాల రిజిస్ట్రేషన్లు కానున్నాయి. ఆయా జిల్లాలకు కేటాయించిన కోడ్‌తో (33 జిల్లాలు..టీజీ-01 నుంచి టీజీ-38) ఈ వాహన రిజిస్ట్రేషన్లు జరగనున్నాయి. ఇప్పటివరకు టీఎస్ పేరిట జరిగిన వాహనాలు యథావిధిగా కొనసాగుతాయి. నూతన వాహనాలకే టీజీ నెంబర్‌తో రిజిస్ట్రేషన్ చేయనున్నారు. ఇందుకు సంబంధించి రవాణాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అందుకోసం ఆ శాఖ గురువారం సాయంత్రం 4గంటల తర్వాత అన్ని రవాణా సర్వీసులను నిలిపివేసింది. అనంతరం సాఫ్ట్‌వేర్‌లో టీఎస్ స్థానంలో టీజీగా మార్చే పనులు చేపట్టింది. ఆ మేరకు కావాల్సిన సాఫ్ట్‌వేర్‌లో అప్‌డేట్ చేసి.. ట్రయల్ రన్ కూడా నిర్వహించింది. ట్రయల్ రన్ సక్సెస్‌ను బట్టి నేటి నుంచి అమల్లోకి తీసుకురానుంది.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గత ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలపై వరుస సమీక్షలు చేస్తూ.. అవసరమైన చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో వాహన రిజిస్ట్రేషన్లకు టీఎస్ కాకుండా టీజీగా మార్చాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. 2014 జూన్ 2 తర్వాత అప్పటి ప్రభుత్వం కొత్త వాహనాలకు టీఎస్ పేరుతో వాహన రిజిస్ట్రేషన్లకు అనుమతించింది. దీనిపై అప్పట్లోనే తీవ్ర వ్యతిరేకత వచ్చినప్పటికీ గత ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో మళ్లీ టీజీ పేరుతో వాహన రిజిస్ట్రేషన్లు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 4న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆ మేరకు తీర్మానం చేసింది. అదే నెల 20న ఈ అంశంపైనే ప్రత్యేకంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని సీఎం రేవంత్ రెడ్డి కలిసి విజ్ఞప్తి చేశారు. అందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖత తెలుపగా.. మార్చి 12న కేంద్ర రవాణాశాఖ గెజిట్ విడుదల చేసింది. అందుకు కొనసాగింపుగా గురువారం తెలంగాణ ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీగా ప్రతిపాదిస్తూ గెజిట్ విడుదల చేసింది.

కొత్త నెంబర్లు.. 'ఫ్యాన్సీ'కి ఫుల్ గిరాకీ..

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 54 రవాణాశాఖ కార్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో ఇప్పటివరకు ఏపీ రిజిస్ట్రేషన్ పేరుతో అన్ని రకాల వాహనాలు 70 లక్షలు ఉండగా.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన ఈ పదేండ్ల కాలంలో దాదాపు 92లక్షల వాహనాలు టీఎస్ పేరుతో రిజిస్టరయ్యాయి. ప్రస్తుతం ఈ వాహనాలు యథావిధిగా కొనసాగనున్నాయి. కొత్తగా రిజిస్ట్రేషనయ్యే వాహనాలకు మాత్రమే టీజీ పేరుతో నెంబర్లను కేటాయించనున్నారు. గురువారంతోనే టీఎస్ సీరిస్ పేరిట రిజిస్ట్రేషన్ క్లోజ్ చేశారు. ఇప్పటికే నెంబర్లు రిజర్వ్ చేసుకున్న వారికి మాత్రం ఈనెల 29 వరకు సమయం ఉంటుంది. నేటి నుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాలకు టీజీ 0001 కేటాయించనున్నారు. ఉదాహరణకు ఖైరతాబాద్ ఆర్టీఏ పరిధిలో చూసుకున్నట్టయితే.. టీజీ09ఏఏ0001 నెంబర్ రానుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగానూ ఆయా జిల్లాలకు కేటాయించిన కోడ్ సీరిస్‌తో రానున్నాయి. వాహన యజమానులు 0001 నుంచి 0999 వరకు నంబర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. కాగా, మళ్లీ ప్రారంభ సీరిస్‌తో నెంబర్లు వస్తుండటంతో వచ్చే వారం పది రోజులు ఫ్యాన్సీ నంబర్లకు ఫుల్ గిరాకీ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. దీంతో ఆర్టీఏ ఖజానాకు సైతం భారీగా ఆదాయం సమకూరనుంది.

ముఖ్యమంత్రికి ప్రత్యేక నెంబర్ కేటాయింపు?

టీఎస్ నుంచి టీజీగా మారుతుండటంతో అందరిలో ఆసక్తి కనిపిస్తోంది. ఇప్పటికే కొత్త వాహనాలు కొన్నవారు టీజీ నెంబర్ ప్లేట్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎంతో ఆత్రుతతో ఉన్నారని, వందల సంఖ్యలో వాహనదారులు ఎదురు చూస్తున్నారని ఆర్టీఏ అధికారులు చెబుతు న్నారు. శుక్రవారం నుంచి టీజీగా వాహన రిజిస్ట్రేషన్లు ప్రారంభమవు తుండటంతో ఆర్టీఏ కార్యాలయా లకు వాహనాదారులు భారీగా తరలొచ్చే అవకాశాలున్నాయి. అయితే నెంబర్ల కేటాయింపు అంతా ఆన్‌లైన్‌లో జరుగు తుండటంతో ఇబ్బం దులు ఉండక పోవచ్చు. ఇప్పటికే సీఎంవో వర్గాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వయ్ కోసం టీజీ09 ఆర్ఆర్ 0009 పేరిట నెంబర్ రిజర్వ్ చేసుకునేం దుకు కావాల్సిన దరఖాస్తు సమర్పించినట్టు సమాచారం. అందుకోసం ప్రభుత్వం త్వరలో ప్రత్యేక జీవో జారీ చేయనున్నట్టు తెలిసింది.

కార్మిక, రైతాంగ సమస్యలే ఎన్నికల ఎజెండా

73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు కరువు

- 1500 పరిశ్రమల్లో 2.50 లక్షల మంది కార్మికులు
- లేబర్ కోడ్‌లు తెచ్చిన మోడీ పట్ల తీవ్ర వ్యతిరేకత
- పంటలకు దక్కని కనీస మద్దతు ధరలు
- మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రభావం చూపుతున్న సమస్యలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రాబోతుంది. ఇప్పటికే ఆయా రాజకీయ పార్టీలు అభ్యర్థులను ఖరారు చేసే పనిలో బిజీబిజీగా ఉన్నాయి. మెతుకు సీమగా పేరొందిన మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీ చేయనున్నాయి. రెండు దశాబ్దాలుగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో జాతీయ పార్టీల అభ్యర్థులు గెలవలేకపోయారు. బీఆర్ఎస్ వరుసగా ఐదు పర్యాయాలు గెలుస్తూ వచ్చింది. ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా బీఆర్ఎస్‌ను ఓడించి గెల్చి తీరాలన్న పట్టుదలతో కాంగ్రెస్, బీజేపీలున్నాయి. పార్టీల బలాబలాల పరిస్థితి పక్కన పెబడితే.. పారిశ్రామిక, వ్యవసాయక ప్రాంతంగా ఉన్న మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో కార్మిక, రైతాంగ సమస్యలే ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపనున్నాయి. నియోజకవర్గం పరిధిలో ఉన్న వేలాది పరిశ్రమల్లో లక్షలాది మంది కార్మికులున్నారు. వీరికి సంబంధించి షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాల సవరణ జరగట్లేదు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల్ని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తేనుంది. బీడీ కార్మికుల సమస్యలూ ఉన్నాయి. వీటిపైనా కార్మిక వర్గం తీవ్ర ఆగ్రహంతో ఉంది. అదే విధంగా పంటలకు కనీస మద్దతు ధర లేకపోవడం, కేంద్రం నల్ల చట్టాల్ని తెచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టాలని చేస్తున్న నిర్ణయాల ప్రభావం కూడా తీవ్రంగా ఉండనుంది.

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంతో ప్రత్యేకత ఉంది. 18.12 లక్షల మంది ఓట్లున్నారు. వీరిలో కార్మికులు, రైతులే పది లక్షల వరకు ఉన్నారు. పటాన్‌చెరు, సంగారెడ్డి, నర్సాపూర్, మెదక్, గజ్వేల్, సిద్దిపేట అసెంబ్లీ నియోకజవర్గాల్లో భారీ, మధ్యతరహా పరిశ్రమలు విస్తరించి ఉన్నాయి. దుబ్బాక, మెదక్ నియోజకవర్గాల్లో బీడీ పరిశ్రమ విస్తరించింది. అదే విధంగా మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక వంటి అసెంబ్లీ నియోజకవర్గాల్లో వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉంది. కాళేశ్వరం, సింగూరు జలాల వినియోగంతో పటాన్‌చెరు మినహా అన్ని నియోజకవర్గాల్లోనూ వరి, పత్తి, చెరకు, మామిడి వంటి పంటలు 10 లక్షల ఎకరాల్లో పండుతున్న పరిస్థితి ఉంది. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఏర్పడాలనే విషయాలపై అసెంబ్లీ ఎన్నికలు నిర్ణయించినా.. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్ల ఆలోచన వేరుగా ఉండనుంది. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే తమకు మేలు చేకూరుతుందనే విషయాల్ని ఓటర్లు ఆలోచించే అవకాశముంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఇంత కాలం తీసుకున్న నిర్ణయాలు మేలు చేశాయా.. కీడు చేశాయా..? అనే అంశాలను కూడా ఓటరు పరిశీలన చేసే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు బావిస్తున్నారు.

73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు.. నాలుగు లేబర్‌కోడ్స్

పటాన్‌చెరు మినీ ఇండియాగా మారింది. పటాన్‌చెరు నియోజకవర్గంలోని పాశమైలారం, పటాన్‌చెరు, బొల్లారం, గడ్డపోతారం, బొంతపల్లి, ఆర్‌సీపురం ప్రాంతంలోనే 1300 పరిశ్రమలున్నాయి. సంగారెడ్డి, నర్సాపూర్, మెదక్, గజ్వేల్, సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ వందలాది పరిశ్రమలున్నాయి. 73 షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాలను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రాథమిక నోటిఫికేషన్ ఎన్నికల వేళ చర్చనీయాంశమైంది. 2 నెలల గడువిచ్చి అభ్యంతరాలను కోరింది. ప్రిన్సిపల్ అడ్వైజరీ ప్లానింగ్ కమిషన్ స్టాండింగ్ కమిటీ ఇచ్చిన రికమండేషన్స్, కనీస వేతనాల సలహా మండలి సూచనలు, పెరుగుతున్న ధరలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని కార్మిక వర్గం అభిప్రాయపడుతోంది. ఇప్పటికే అమల్లో ఉన్న పాత జీవోల వేతనాలకు కొత్తగా ప్రతిపాదించిన వేతనాలకు ఒక్క రూపాయి కూడా పెరకపోగా కొన్ని షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో వేతనాలు తగ్గుతున్నాయని కార్మికులు ఆవేదన వ్యకం చేస్తున్నారు. పెరిగిన ధరలు, సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా కనీస వేతనాలను నిర్ణయించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

నవతెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS SERVICES

సివిల్ పనిలేదు. ప్రభుత్వ ఉద్యోగులకి గ్యారంటార్లు అవసరం లేదు. తక్కువ వడ్డీతో పర్సనల్ / బిజినెస్ మరియు స్థిరాస్తులపై 5 లక్షలపైన ఫైనాన్స్ సంప్ర: 9851595952

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "నవతెలంగాణ" పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు, పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజినీర్ వారి కార్యాలయం, పిఆర్ సర్కిల్, పెద్దపల్లి
టెండర్ నోటీసు
ఎన్ఐటి నెం.టి1/టెండర్/74 నుంచి 87/2023-24, తేది:14-03-2024
దిగువ పేర్కొన్న (14) పనులు నిమిత్తం డిఎంఎఫ్‌టి, ఎఫ్‌డిఆర్,ఎంఆర్‌ఆర్ మరియు ఎంపిపి గ్రాంట్స్ పనుల నిమిత్తం జయశంకర్ భూపాలపల్లిలో చేపట్టాల్సి ఉంటుంది. మొత్తం అంచనా వ్యయం రూ.1874.60లక్షలు. ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నుంచి టెండర్ షెడ్యూల్‌ను తేది:16-03-2024 నుంచి 03-04-2024 వరకు పొందవచ్చును. ప్రతి ఒక్క టెండర్ కొరకు కనీసం అప్‌లోడ్ తేదీ నుంచి కనీసం వారం (07) రోజుల పనిదినాల్లోపు పాల్గొనాలి. ఇతర వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ యొక్క వెబ్‌సైట్ https://tenders.telangana.gov.in ఇ-మెయిల్ ఐడి: seprpeddapally@gmail.com వద్ద నుంచి పొందవచ్చును. పూర్తి వివరాలు సూపరింటెండింగ్ ఇంజినీర్ వారి కార్యాలయం, పిఆర్ సర్కిల్, పెద్దపల్లి వద్ద నుంచి పొందవచ్చును. సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, పిఆర్ సర్కిల్, పెద్దపల్లి
DIPR R.O.No.3014-DP/CL/ADVT/1/2023-24, Dt: 14.03.2024

తెలంగాణ ప్రభుత్వం
మున్సిపల్ కౌన్సిల్ వారి కార్యాలయం, సుల్తానాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
1) ఇ1/397/2024, తేది:14-03-2024, 2) పనుల సంఖ్య: 12 పనులు, అంచనా వ్యయం: రూ.37.72లక్షలు, 3) బిడ్ డాక్యుమెంట్లు 15-03-2024, మ.గం.2-00 నుంచి అందుబాటులో ఉంటాయి. 4)బిడ్ల సమర్పణకు చివరి తేది:22-03-2024, సా.గం.4-00 వరకు 5) టెక్నికల్ & ప్రైస్ బిడ్ ప్రారంభం తేది& సమయం:22-04-2024, సా.గం.5-00 6) సంబంధిత అధికారి యొక్క పేరు మరియు చిరునామా: శ్రీ కె.వేణుమాధవ్, కమిషనర్, సుల్తానాబాద్ మున్సిపాలిటీ, పెద్దపల్లి జిల్లా, దయచేసి సంప్రదించండి: సెల్ నెంబర్: 6309532229 మరియు కె.సతీష్ కుమార్, ఎంఇ సెల్ నెంబర్: 9490862431. సం/-
DIPR R.O.No.11742-PP/CL/ADVT/1/2023-24, Dt: 14.03.2024 కమిషనర్, సుల్తానాబాద్ మున్సిపాలిటీ

ఎన్.ఎ.యం. ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్
ప్రజా ప్రకటన
తేది. 16.03.2024 నుండి మాడుగులపల్లి టోలు ప్లాజా (కి.మీ.41+125) వద్ద సవరించిన రుసుము వివరములు.
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా తెలంగాణ ప్రభుత్వము ఉత్తర్వుల సంఖ్య జిఓ.నెం.21, తేది.20.01.2014 కి అనుగుణముగా ప్రచురితమైన రాజపత్రమును అనుసరించి మరియు చీఫ్‌ఇంజనీరు (రహదారులు మరియు భవనముల శాఖ, పి.పి.పి హైద్రాబాద్, తెలంగాణ) వారిచే ప్రచురితమైన ఉత్తర్వులు సదరు లేఖ సంఖ్య-88/CE(R&B)PPP&EAP)PD(PPP)/EE(PPP)/DEE-2/AEE-2/2007 తేది.12.03.2024 అనుగుణముగా దిగువ తెలుపబడిన ధరలను సవరణ చేయడమైనది
పైన ఉదహరించబడిన ప్రభుత్వము వారి ఉత్తర్వుల మేరకు అభివృద్ధి చేసిన నాలుగు వరుసల తెలంగాణ రాష్ట్ర రహదారిని ఉపయోగించుకొనే వాహనదారులు 70.610 కి.మీ లకు గాను మాడుగులపల్లి టోలు ప్లాజా (కి.మీ.41+125 మాడుగులపల్లి గ్రామం & మండలం నల్గొండ జిల్లా, తెలంగాణ) వద్ద సవరించబడిన టోలు రుసుములు తేది. 16.03.2024.00.00AM గంటల నుండి అమలు చేయబడును.

వాహన వివరములు	ఒక సారి ప్రయాణం (రూ.)	రోజు వారి ప్రయాణం(రూ.)	నెలసరి ప్రయాణం (రూ.)
1. కారు/జీపు/వ్యాన్	76	114	2,288
2. లైట్ కమర్షియల్ వాహనము / మినీ బస్సు	153	229	4,575
3. బస్సు / ట్రక్	305	458	9,151
4. మల్టీ యాక్సిల్ వాహనము/ హెవీ కన్‌స్ట్రక్షన్ వాహనము	763	1,144	22,876

1. స్థానికులకు (టోలు ప్లాజా నుండి 20 కి.మీ పరిధిలో) మాత్రమే వర్తించు టోలు రుసుము వివరములుః
i) నెలసరి ప్రయాణం వాణిజ్యపరమైన వాహనములకు (కారు/జీపు/వ్యాన్) రూ.390/-, వాణిజ్యపరము కాని వాహనములకు (కారు/జీపు/వ్యాన్) పూర్తి మినహాయింపు ఇవ్వబడును.
ii) లైట్ కమర్షియల్ వాహనములకు రోజు వారి ఒక ప్రయాణమునకు రూ.40/- (నిర్దేషించబడిన పత్రాలు సమర్పించవలెను)
iii) ఒక్క ట్రక్‌కు రోజు వారి ఒక ప్రయాణమునకు రూ.65/- (నిర్దేషించబడిన పత్రాలు సమర్పించవలను).
2. టోలు రుసుము నుండి వాహనములకు మినహాయింపు ప్రచురితమైన రాష్ట్ర రాజపత్రమును తేది. 20.01.2014 అనుగుణముగా వర్తింపచేయును.
3) అదనపు భరువు కలిగిన వాహనములపై విదించు అదనపు